Registered No. HSE/49. [Price : Rs.1-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 3] AMARAVATI, TUESDAY, MARCH 20, 2018.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th March, 2018.

## L. A. BILL No. 3 of 2018

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH MUTUALLY AIDED CO-OPERATIVE SOCIETIES ACT, 1995.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-nineth Year of the Republic of India, as follows :-

**1.** (1) This Act may be called the Andhra Pradesh Mutually Aided Co-operative Societies (Amendment) Act, 2018. Short title and commencement.

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

**2.** In the Andhra Pradesh Mutually Aided Co-operative Societies Act, 1995, in section 14,- Amendment of section 14 Act 30 of 1995.

(i) in sub-section (1), after the proviso, the following proviso shall be inserted, namely ,-

"Provided further that in the case of a coperative society, other than a cooperative bank, deposits shall be mobilized only from those members who have voting rights in that cooperative society.".

(ii) after sub-section (1), the following sub-section shall be inserted, namely,-

"(1-A) Notwithstanding anything contained in the sub-section (1), a cooperative bank may mobilize funds in the shape of deposits, debentures, loans and other contributions from any person other than its member, to such extent and under such conditions as may be permissible under the bye-laws, subject to the provisions of the Banking Regulation Act, 1949.". Central Act 10 of 1949.

(iii) in sub-section (2),-

(a) the word "deposits" shall be omitted;

(b) after the existing proviso, the following "Explanation" shall be added, namely,-

"**Explanation :** For the purpose of this section a "cooperative bank" means a society registered under this Act, which is doing the business of banking as defined in clause (b) of sub-section (1) of section 5 of the Banking Regulation Act, 1949.".

## STATEMENT OF OBJECTS AND REASONS

According to section 14 (2) of the Andhra Pradesh Mutually Aided Cooperative Societies Act, 1995, a cooperative Society may also mobilize funds in the shape of deposits, debentures, loans and other contributions from other individuals and institutions, to such extent under such conditions as may be permissible under the bye-laws.

Under the above provision, the societies are accepting deposits from the non-member/public.

The task force for Urban Cooperative Bank (TAFCUB), requested the Register of Cooperative Societies to ensure to stop unlicensed entities in conducting banking business forthwith and amend their bye-laws which permit them to conduct banking business without obtaining license from Reserve Bank of India(RBI).

The RBI conducted incognito visits to the Cherukuri Mutually Aided Cooperative Society Limited (CMACCS), regarding illegal collection of deposits and found that, it is conducting business in violation of various provisions of the RBI Act, 1934. The RBI kept the application of one of the group companies, Cherukuri Finance India Limited, in abeyance and advised to comply with the violations so as to consider its application for grant of certificate of Registration. The Society is not displaying its name as Mutually Aided Cooperative Society (MACS). It has started several groups and subsidiary organizations like Cherukuri Real Estates & Constructions, Cherukuri Swarnanjali, Cherukuri Adverting, Cherukuri Diagnostics, Cherukuri Old Age Homes. The deposits accepted by the society have been diverted to its subsidiaries for the development of their business. The recovery of diverted funds depends on the earning of profits by its subsidiaries.

The State Level Coordination Committee (SLCC), which is a permanent Institutional Mechanism for coordination among the regulators and the enforcement agencies to deal with the issues of un-authorized/unregistered deposit taking or money collection scheme Chaired by the Chief Secretary to the Government, discussed the issue.

The Banking Regulation Act, 1949 prevails over the Andhra Pradesh Mutually Aided Cooperative Societies Act, 1995. The RBI permission is required to accept deposits from public.

Accordingly, Government have decided to make suitable amendments to the Andhra Pradesh Mutually Aided Cooperative Societies Act, 1995 with the following objects, namely:

(i) The main objective of the proposed amendments to the section 14 of the Andhra Pradesh Mutually Aided Cooperative Societies Act, 1995, to curtail the societies from collection of deposits from non-members/public.

(ii) To ensure that the provisions of the Andhra Pradesh Mutually Aided Cooperative Societies Act, 1995, are in accordance with the Banking Regulation Act, 1949.

(iii) To prevent the money laundering in societies functioning under the Andhra Pradesh Mutually Aided Cooperative Societies Act, 1995.

(iv) To ensure that the interest of the depositors are safeguarded.

This Bill seeks to give effect to the above decision.

C. ADINARAYANA REDDY,
MINISTER FOR MARKETING, WARE
HOUSING, ANIMAL AND HUSBANDRY,
DAIRY DEVELOPMENT, FISHERIES AND COOPERATIVES.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Mutually Aided Cooperative Societies (Amendment) Bill, 2018, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

C. ADINARAYANA REDDY,
MINISTER FOR MARKETING, WARE
HOUSING, ANIMAL AND HUSBANDRY,
DAIRY DEVELOPMENT, FISHERIES AND COOPERATIVES.

M. VIJAYA RAJU,
Secretary to State Legislature (I/c).

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2018, మార్చి 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2018 లోని 3వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల చట్టము, 1995ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు అరవై తొమ్మిదవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల (సవరణ) చట్టము, 2018 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియమితము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల చట్టము, 1995 యొక్క 14వ పరిచ్ఛేదములో,- 14వ పరిచ్ఛేదమునకు సవరణ. 1995లోని 30వ చట్టము.

(i) ఉపపరిచ్ఛేదము (1)లోని వినాయింపు తరువాత క్రింది వినాయింపును చొప్పించవలెను, అదేదనగా,-

"అంతేకాకుండా, సహకార బ్యాంకు కానట్టి ఒక సహకార సంఘము విషయంలో సదరు సహకార సంఘములో ఓటు వేయుటకు హక్కును కలిగి ఉన్నట్టి సభ్యులనుండి మాత్రమే డిపాజిట్లను సమీకరించవలెను.".

(ii) ఉపపరిచ్ఛేదము (1) తరువాత క్రింది ఉపపరిచ్ఛేదమును చొప్పించవలెను, అదేదనగా,-

"(1-ఎ) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికీ ఒక సహకార బ్యాంకు, బ్యాంకింగు క్రమబద్ధీకరణ చట్టము, 1949లోని నిబంధనలకు లోబడి, ఉపనిబంధనావళి క్రింద అనుమతించదగునట్టి మేరకు మరియు అట్టి షరతుల క్రింద తన సభ్యులు కానట్టి ఎవరేని ఇతర వ్యక్తి నుండి డిపాజిట్లు, డిబెంచర్లు, ఋణములు, మరియు ఇతర విరాళముల రూపములో నిధులను సమీకరించకొనవచ్చును." ,4లో 10వ ౹౨ చట్టము

(iii) ఉపపరిచ్ఛేదము (2)లో,-

(ఎ) "డిపాజిట్లు" అను పదమును పదలివేయవలెను.

(బి) ప్రస్తుతం ఉన్నట్టి వినాయింపు తరువాత ఈ క్రింది "విశదీకరణ"ను చేర్చవలెను, అదేదనగా,-

**"విశదీకరణ :** ఈ పరిచ్ఛేదము నిమిత్తం "సహకార బ్యాంకు" అనగా, బ్యాంకింగు క్రమబద్ధీకరణ చట్టము, 1949 యొక్క 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)లో నిర్వచించబడినట్లుగా బ్యాంకింగు వ్యాపారము చేస్తూ ఈ చట్టము క్రింద రిజిష్టరయినట్టి ఒక సంఘము అని అర్థము.".

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల చట్టము, 1995లోని 14(2) పరిచ్ఛేదము ప్రకారం ఒక సహకార సంఘము కూడా ఉప నిబంధనావళి క్రింద అనుమతించదగునట్టి మేరకు, అట్టి షరతుల క్రింద ఇతర వ్యక్తులు మరియు సంస్థల నుండి డిపాజిట్లు, డిబెంచర్లు, ఋణములు మరియు ఇతర విరాళముల రూపంలో నిధులను సమీకరించుకొనవచ్చును.

పై నిబంధనల క్రింద సభ్యుడు కానట్టి పబ్లికు నుండి సంఘాలు డిపాజిట్లను స్వీకరిస్తున్నాయి.

లైసెన్సు లేని సంస్థలు బ్యాంకింగు వ్యాపారాన్ని తక్షణమే నిలిపివేసేటట్లు మరియు భారతీయ రిజర్వుబ్యాంకు (ఆర్‌బిఐ) నుండి లైసెన్సును పొందకుండా బ్యాంకింగు వ్యాపారాన్ని నిర్వహించడానికి అనుమతినిచ్చేవారి ఉప నిబంధనావళిని సవరణ చేసేటట్లు చూడవలసిందిగా పట్టణ సహకార బ్యాంకు యొక్క టాస్కుఫోర్సు (టిఏఎఫ్‌సియుబి), సహకార సంఘాల రిజిస్ట్రారును కోరింది.

డిపాజిట్ల అక్రమ సేకరణకు సంబంధించి ఆర్‌బిఐ చెరుకూరి పరస్పర సహాయ సహకార సొసైటీ లిమిటెడ్‌ను (సి.ఎం.ఏ.సి.సి.ఎస్.) రహస్యంగా సందర్శించి, అది ఆర్‌బిఐ చట్టము, 1934లోని వివిధ నిబంధనలను అతిక్రమించి వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్లుగా కనుగొనడం జరిగింది. గ్రూపు కంపెనీలలో ఒకటైన చెరుకూరి ఫైనాన్సు ఇండియా లిమిటెడ్ రిజిస్ట్రీకరణ కొరకు ఆర్‌బిఐకి దరఖాస్తు చేయగా, అది సదరు దరఖాస్తును పరిశీలించి, ధ్రువపత్రాన్ని మంజూరు చేయడానికి వీలుగా దానిని కొంతకాలంపాటు నిలిపి ఉంచి, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన అతిక్రమణలు లేకుండా ఉండునట్లుగా చూడవలసిందిగా సలహా ఇవ్వడం జరిగింది. పరస్పర సహాయ సహకార సంఘం (ఎం.ఏ.సి.ఎస్.) అని తన పేరును సంఘం చూపించుట లేదు. చెరుకూరి రియల్ ఎస్టేట్స్ & కన్‌స్ట్రక్షన్స్, చెరుకూరి స్వర్ణాంజలి, చెరుకూరి ఎడ్వర్టింగ్, చెరుకూరి డయాగ్నస్టిక్స్, చెరుకూరి ఓల్డ్‌ఏజ్ హోమ్స్ వంటి అనేక గ్రూపులు మరియు అనుబంధ సంస్థలను అది ప్రారంభించింది. సంఘం స్వీకరించిన డిపాజిట్లను వారి వ్యాపార అభివృద్ధి కోసం తన అనుబంధ సంస్థలకు మళ్లించడం జరిగింది. మళ్లించబడిన నిధులను తిరిగిరాబట్టడం అనేది దాని అనుబంధ సంస్థలు ఆర్జించే లాభాలపై ఆధారపడి ఉంటుంది.

అనధికారికంగా రిజిష్టరు చేయబడని డిపాజిట్ స్వీకరణ లేదా ద్రవ్య సేకరణ పథకాలకు చెందిన వివాదాంశాలలో వ్యవహరించడానికై రెగ్యులేటర్స్ మరియు అమలు ఏజెన్సీల మధ్య సమన్వయం కుదర్చటానికై ఒక శాశ్వత సంస్థాగత యంత్రాంగంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఉన్నట్టి రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ ( ఎస్‌ఎల్‌సిసి) ఈ అంశాన్ని చర్చించింది.

ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల చట్టము, 1995పై బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం, 1949 ప్రభావం చూపుతుంది. పబ్లికు నుండి డిపాజిట్లను స్వీకరించడానికి ఆర్‌బిఐ అనుమతి అవసరమై ఉంటుంది.

ఆ ప్రకారంగా, ఈ క్రింది ఉద్దేశాలతో ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల చట్టం, 1995కు తగిన సవరణలను చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అవి ఏవనగా,-

(i) సభ్యులు కానట్టి పబ్లికు నుండి సంఘాలు డిపాజిట్లను సేకరించడాన్ని తగ్గించడానికై ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల చట్టం, 1995లోని 14వ పరిచ్ఛేదమునకు ప్రతిపాదిత సవరణలు చేయడం ప్రధాన ఉద్దేశ్యంగా ఉన్నది.

(ii) బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ చట్టం, 1949కు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల చట్టం, 1995లోని నిబంధనలు ఉండేటట్లు చూడడానికి.

(iii) ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల చట్టం, 1995 క్రింద పనిచేస్తున్నట్టి సంఘాలలో ద్రవ్య-అక్రమ చలామణిని నిరోధించడానికి.

(iv) డిపాజిటర్ల ప్రయోజనానికి రక్షణ ఉండేలా చూడడానికి.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

**సి. ఆదినారాయణ రెడ్డి,**
మార్కెటింగ్, గిడ్డంగులు, పశు సంవర్ధక,
డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య మరియు సహకార శాఖల మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయ సహకార సంఘముల (సవరణ) బిల్లు, 2018ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానము యొక్క 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పి. ఆదినారాయణ రెడ్డి,
మార్కెటింగ్, గిడ్డంగులు, పశు సంవర్ధక,
డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య మరియు సహకార శాఖల మంత్రి.

ఎమ్. విజయ రాజు,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

---- x ----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.